

శివారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- **అభివృద్ధిని చూసి ఓటెయ్యండి**
- **కాంగ్రెస్ మాటలు వింటే గోసపడడం ఖాయం**
- **భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**
- **పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివారెడ్డిగూడెం, రామలింగంపల్లి, గోస్కొండ, పెదరావులపల్లిలో గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ మాటలు వింటే గోసపడడం ఖాయమన్నారు. 60 ఏండ్లలో జరుగని అభివృద్ధి పదేండ్లలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాల నరసింహ, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, సర్పంచులు పీసర్ల మంజులామహిపాల్‌రెడ్డి, రమావత్ రాజునాయక్, ఫకీరు లావణ్యాదేవేందర్‌రెడ్డి, మట్ట బాలమణీసుదర్శన్‌గౌడ్, ఉపసర్పంచులు నారి రాజేందర్, మండల నరసింహ, గుర్రం బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సరసాని నర్సిరెడ్డి, మండల నరసింహ, వాకిట బాల్‌రెడ్డి, సంపత్, నాయకులు పాల్గొన్నారు.



కొండమడుగులో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల సతీమణి వనిత

# మరోసారి పైళ్ల శేఖర్‌రెడ్డిని ఆశీర్వదించండి

- **ఎమ్మెల్యే పైళ్ల సతీమణి వనిత**

బీబీనగర్, నవంబర్ 1 : భువనగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని, ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత కోరారు. బుధవారం మండలంలోని కొండమడుగులో మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరికీ ఎమ్మెల్యే అందుబాటులో ఉంటారని, మరోసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వాకిటి గణేశ్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, కడెం చంద్రశేఖర్, కడెం కిరణ్ కుమార్, పార్టీ మహిళా అద్యక్షురాలు పిట్టల శ్యామలాశ్రీనివాస్ పాల్గొన్నారు.




నాగారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

వలిగొండ, నవంబర్ 1 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని నాగారంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బర్ల నాగార్జున, బొడిగె చందు, ఎండీ సలీం, సత్యం, సత్తయ్య, మహేశ్, ప్రవీణ్, శ్రీను, యాదయ్య, వెంకటేశ్, అరుణ్, వెంకన్న, శేఖర్, నాని, శ్రీకాంత్, బాబు పాల్గొన్నారు.

# కమలం కల్లోలం..

## జిల్లాలో మరింత క్షీణించిన కాషాయ పార్టీ

- బీజేపీ పాత, కొత్త నేతల మధ్య కుదరని సయోధ్య
- గూడూరు నారాయణరెడ్డికి సహకరించని పాత కేడర్
- డిపాజిట్ రావడంపై ఆ పార్టీలోనే అనుమానాలు
- ఆలేరులో ఇంకా కొలిక్కి రాని టికెట్ ఖరారు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి రాజుకుంది. ఇప్పటికే బీఆర్‌ఎస్ ముందస్తుగా టికెట్లు ప్రకటించి.. ప్రచారంలో దూసుకెళ్తున్నది. కానీ బీజేపీ మాత్రం ఎక్కడా కనిపించడంలేదు. జిల్లాలో రోజురోజుకూ పార్టీ మరింత క్షీణించిపోతున్నది. గెలిచే అవకాశాలు కూసింత కూడా లేకపోవడంతో పాత లీడర్లు పక్కకు తప్పుకున్నారు. దీంతో గత్యంతరం లేక బయట నుంచి వచ్చిన లీడర్లను చేరదీసే ప్రయత్నం చేస్తున్నారు. భువనగిరి నుంచి గూడూరు నారాయణరెడ్డి, ఆలేరు నుంచి పడాల శ్రీనివాస్, సుదగాని హరి శంకర్ గౌడ్‌ను చేర్చుకున్నారు.

### పాత, కొత్తల మధ్య కుదరని సయోధ్య..

బీజేపీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డిని ప్రకటించారు. అయితే గూడూరు ఈ మధ్యకాలంలోనే కాంగ్రెస్ నుంచి కాషాయ పార్టీలో చేరారు. అయితే ఆ పార్టీలో అంతకు ముందే పలువురు పాత, సీనియర్ నేతలు టికెట్ ఆశించారు. అయినప్పటికీ మధ్యలో వచ్చిన గూడూరుకు టికెట్ ఇచ్చారు. దీంతో నేతల మధ్య పాత, కొత్త పంచాయితీ నడుస్తున్నది. సాధారణంగా బీజేపీ పాత నేతలకు టికెట్ ఇవ్వకుంటే.. కొత్తగా వచ్చిన నేతలకు వారి సహకరించిన దాఖలాలు పెద్దగా లేవు. మునుగోడు ఉప ఎన్నికల్లోనూ ఇదే రుజువైంది. దీంతో నియోజకవర్గంలో పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడంలేదు. పైగా గూడూరు నారాయణరెడ్డి పాత నేతలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ముందు నుంచి ఉన్న బీజేపీ నేతలు ఆయనపై గుర్రుగా ఉన్నారు. ఆయనకు సహకరించేదిలేదని స్పష్టం చేస్తున్నారు. మరోవైపు గూడూరుకు డిపాజిట్ దక్కడంపై ఆ పార్టీ నేతలే గుసగులాడుకుంటున్నారు. ప్రచారానికి పోతే పట్టుమని పది మంది కార్యకర్తలు కూడా ఆయన వెంట ఉండడంలేదని చెవులు కొరుక్కుంటున్నారు.

### బీజేపీని వీడి బీఆర్‌ఎస్‌లోకి..

జిల్లాలో రోజురోజుకు బీజేపీ మరింత క్షీణిస్తున్నది. ఉన్నదే నలుగురు లీడర్లు అయినా వారికి కూడా సయోధ్య లేకపోవడంతో కిందిస్థాయి కేడర్ గందరగోళంలో ఉంది. దీంతో నిత్యం పార్టీ వీడుతున్నారు. వారంతా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారు. కేసీఆర్ నాయకత్వం, పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారు. ఇటీవల భువనగిరి, ఆలేరు నియోజకర్గంలో జోరుగా చేరికలు జరిగాయి. ఇటీవల భువనగిరి పట్టణంలోని బీజేపీ కౌన్సిలర్ ఊదరి లక్ష్మి, సతీశ్, జిల్లా కార్యదర్శి నీలం రమేశ్‌తోపాటు తుర్కపల్లికి చెందిన ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డొంకిని రాజు గులాబీ జెండా కప్పుకొన్నారు.

### ఆలేరులో ఇంకా తేలని అభ్యర్థి..

జిల్లాలో మరో నియోజకవర్గమైన ఆలేరులోనూ పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ ఇప్పటికీ ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. ఆలేరులోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే అపోహ ఉంది. దీంతో ఈ నియోజకర్గంలోనూ పాత, కొత్త అనే లొల్లి నడుస్తున్నది. ఇక ఎలాగూ ఓడిపోయేదని, పోటీ చేసి అభాసుపాలయ్యేది ఎందుకనే ఉద్దేశంతో బరిలో ఉండేందుకు ఓ బీజేపీ కీలక నేత వెనకంజ వేస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా ఉన్న అరకొర కేడర్ కూడా అయోమయంలో పడింది. గత ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా దొంతిరి శ్రీధర్ రెడ్డి పోటీ చేయగా కేవలం 2.57శాతంతో 4,967 ఓట్లు మాత్రమే దక్కాయి. ఈసారి అవి కూడా రావనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

# ఎన్నికల నిర్వహణలో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకం

- **కలెక్టర్ హనుమంతు కే జెండగే**

భువనగిరి కలెక్టరేట్ నవంబర్ 1 : ఎన్నికల నిర్వహణలో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకమని, ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకోసం ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అధికారులు పాల్గొన్నారు.

## నేడు భువనగిరి మండలంలో ఎమ్మెల్యే పైళ్ల ప్రచారం

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 1 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బొల్లేపల్లి, హన్మాపురంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30గంటలకు బొల్లేపల్లిలో, సాయంత్రం 5 గంటలకు హన్మాపురంలో నిర్వహించే ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 1 : ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే. జండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ వార్తలను ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం, ప్రింట్ మీడియాలో ప్రచురించడం చేయకూడదని చెప్పారు. ఈనెల 7న ఉదయం 7 గంటల నుంచి 30న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్‌ను నిషేధించినట్లు పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 1 : మండల కేంద్రంలోని సంజీవయ్యకాలనీకి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్‌గౌడ్, యువజన విభాగం మండలాధ్యక్షుడు నరేందర్, గణేశ్, శ్రీనివాస్, శ్రీనివాస్, పక్కీర, బాలరాజు, నరసింగరావు పాల్గొన్నారు.



యువకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి అహ్వానిస్తున్న గోలి పింగళ్‌రెడ్డి